


RNI: APTEL/2010/36742

# న్యూస్ వార్
వార్తా పత్రిక



విలేకరులు కావలెను

తెలుగు భాషపై పట్టు స్థానిక సమస్యలపై అవగాహన కలిగిన ఉత్సాహవంతులైన

యువతి యువకులకు జర్నలిస్ట్‌గా పనిచేసేందుకు సదావకాశం

న్యూస్ వార్ దిన పత్రిక

నూతన ఒరవడి ప్రత్యేక కథనాలతో మీ ముందుకు వస్తున్న న్యూస్‌వార్ దిన పత్రికలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,నియోజకవర్గాలు, మండల కేంద్రాలల్లో వార్తాసేకరణకు విలేకరులు కావలెను ఆసక్తి కలవారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించండి.

94409 91979



నల్లగొండ | epaper.news war.com | మంగళవారం 21, ఏప్రిల్ 2026 | సంపుటి :16 సంచిక :30 | ఎడిటర్: కృష్ణారావు నటవ | పేజీలు : 4 , వెల.2.00


## కాళేశ్వరం ఆలయ అభివృద్ధి పనులకు
# సీఎం రేవంత్ రెడ్డి భూమిపూజ

**భూపాలపల్లి జిల్లా పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**కాళేశ్వర ముక్తేశ్వరస్వామిని దర్శించుకున్న సీఎం**

**రూ.198 కోట్లతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు శ్రీకారం**

హైద్రాబాద్

కాళేశ్వరంలోని ఆలయ అభివృద్ధి పనులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమి పూజ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పర్యటనకు వెళ్లిన ముఖ్యమంత్రి తొలుత కాళేశ్వరంలోని కాళేశ్వర ముక్తేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం రూ.198 కోట్లతో చేపట్టబోయే ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి భూమిపూజ చేశారు. అనంతరం మేడిగడ్డ బ్యారేజీకి చేరుకుని, ఎన్డీఎస్ఏ ఛైర్మన్ అనిల్ జైన్‌తో కలిసి బ్యారేజీని పరిశీలిస్తారు. ఇరిగేషన్ అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహిస్తారు. అక్కడి నుంచి కాటారం మండలం నస్తూరిపల్లికి వెళ్తారు. అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతారు. ఈ సభలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా రెండో విడత నిధులను విడుదల చేస్తారు.





## త్వరలోనే ప్రతీకారం తీర్చుకుంటాం..

### అమెరికాకు ఇరాన్ వార్నింగ్..

2

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత ముదురుతున్నాయి. అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చలు జరుగుతాయని వార్తలు వస్తున్నప్పటికీ, తాజా పరిణా మాలు మాత్రం ఉద్రిక్తతలను మరింత పెంచుతున్నాయి. ఇరాన్ జెండాతో ఉన్న వాణిజ్య నౌక తౌస్కాను అమెరికా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. నౌకపై తొలుత కాల్పులు జరిపి ఆపై అదుపులోకి తీసుకున్నాయి. గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో ఈ ఘటన జరిగింది. ఇరాన్ నౌకను స్వాధీనం చేసుకున్నామని యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు.అమెరికా తన నౌకను స్వాధీనం చేసుకోవడంపై ఇరాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ చర్యను ఇరాన్‌పై దాడిగా భావిస్తూ త్వరలోనే ప్రతీకారం తీసుకుంటామని హెచ్చరించింది.



## రాజస్థాన్ రిఫైనరీలో భారీ అగ్నిప్రమాదం..

రాజస్థాన్, బలోత్రా జిల్లాలోని పచ్‌పద్ర రిఫైనరీలో సోమవారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. రేపు (మంగళవారం) భారత ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ రిఫైనరీ ప్రారంభం కావాల్సి ఉంది. ఇలాంటి సమయంలో రిఫైనరీలో అగ్నిప్రమాదం జరిగింది. గాల్లో వందల అడుగుల ఎత్తు వరకు నల్లటి పొగ కమ్ముకుంది.

2

## మణిపూర్ మంటలకు బీజేపీనే కారణం: రాహుల్

మణిపూర్‌లో తలెత్తిన తాజా ఉద్రిక్తతలపై బీజేపీ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తప్పుపట్టారు. మణిపూర్‌ను బీజేపీ మంటల్లోకి నెట్టిందని, అక్కడి మైతీ, కుకీ తెగల మధ్య ఘర్షణలకు అధికార పార్టీనే కారణమని అన్నారు. తమిళనాడులోని కలచేల్‌లో సోమవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. మణిపూర్ ప్రశాంతంగా ఉండే రాష్ట్రమని, అక్కడ మంటపెట్టారని, వందలాది మంది ప్రాణాలు కోల్పోయారని, ఇప్పటికీ అక్కడ పౌరయుద్ధం జరుగుతూనే ఉందని అన్నారు.

2



## జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లోకి రావడం..హరీశ్ రావుకు ఇష్టం లేదు

బీఆర్ఎస్ పార్టీలోని నేతలపై స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. సోమవారం జగిత్యాలలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీలో ముసలం మొదలైందన్నారు. ఈ రోజు జగిత్యాల వేదికగా జరుగుతున్న బీఆర్ఎస్ సభకు ఆ పార్టీ ఎమ్మెల్యే హరీశ్ రావు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ సభ జగిత్యాలలో జరుగుతుంటే.. హరీశ్ రావుకు ఢిల్లీకి ఏం పని అని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌లోకి జీవన్ రెడ్డి రావడం.. హరీశ్ రావుకు ఇష్టం లేదన్నారు. జీవన్ రెడ్డి ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ ఎదగదన్నారు.

2





2

## నటి అనసూయపై అసభ్యకర పోస్టులు.. నిందితుడి అరెస్ట్

సోషల్ మీడియా వేదికగా మహిళా సెలబ్రిటీలను లక్ష్యంగా చేసుకుని వేధింపులకు పాల్పడుతున్న వారిపై పోలీసులు కొరడా ఝులిపిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రముఖ నటి, యాంకర్ అనసూయ భరద్వాజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ఓ నిందితుడిని అరెస్ట్ చేశారు.

## కేసీఆర్‌ను దగ్గర నుంచి చూస్తే కథేమిటో అర్థమవుతుంది: టీ పీసీసీ చీఫ్

2



కేసీఆర్ అనే పులి ఫాం హౌస్‌కే పరిమితమైందని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. పులి తిన్న ఆవుల గురించి బయటపెడతామని ఆయన స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్‌లో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. కేసీఆర్‌ను దగ్గర నుంచి చూస్తేనే జీవన్ రెడ్డికి ఆయన కథేమిటనేది అర్థమవుతుందన్నారు.

## 'బతికుండగా మీరు అధికారంలోకి రారు'.. హరీశ్‌పై మంత్రి తుమ్మల ఫైర్

మాజీ మంత్రి హరీశ్ రావుపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలు ప్రజలు తెచ్చుకున్న తెలంగాణలో ప్రజల ఆశలపై మట్టి కొట్టి మన్ను పోశారని ఆరోపించారు. రాజకీయ పార్టీలను మోసం చేసి, ప్రజలను వంచించి, వ్యవస్థలను దోచుకున్నారని విమర్శించారు. అవినీతి, అక్రమాలతో రాష్ట్రాన్ని రావణ కాష్టం చేశారని మండిపడ్డారు. అన్ని రాజకీయ పార్టీల విలువలను కాదని, పూర్వీకుల మాట పక్కన పెట్టి అహంకారంతో, దౌర్జన్యంతో పాలన చేశారని మంత్రి అన్నారు.



2



2

## హైదరాబాద్ గచ్చిబౌలిలో అగ్నిప్రమాదం

గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో అగ్నిప్రమాదం సంభవించింది. అపార్ట్‌మెంట్ సెల్లార్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో అపార్ట్‌మెంట్ మొత్తం దట్టమైన పొగ అలముకుంది.

# త్వరలోనే ప్రతీకారం తీర్చుకుంటాం..

## అమెరికాకు ఇరాన్ వార్నింగ్..

హైద్రాబాద్ న్యూస్‌వార్ ప్రతినిధి

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత ముదురుతున్నాయి. అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చలు జరుగుతాయని వార్తలు వస్తున్నప్పటికీ, తాజా పరిణా మాలు మాత్రం ఉద్రిక్తతలను మరింత పెంచుతున్నాయి. ఇరాన్ జెండాతో ఉన్న వాణిజ్య నౌక తౌస్కాను అమెరికా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. నౌకపై తొలుత కాల్పులు జరిపి ఆపై అదుపులోకి తీసుకున్నాయి. గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో ఈ ఘటన జరిగింది. ఇరాన్ నౌకను స్వాధీనం చేసుకున్నామని యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. అమెరికా తన నౌకను స్వాధీనం చేసుకోవడంపై ఇరాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ చర్యను ఇరాన్‌పై దాడిగా భావిస్తూ త్వరలోనే ప్రతీకారం తీసుకుంటామని హెచ్చరించింది. అమెరికా చేసిన ఈ పని వల్ల యుద్ధాన్ని ఆపేందుకు జరుగు తున్న చర్చలు కూడా సంక్షోభంలో పడిపోయా యి. అమెరికా చర్యలను కాల్పుల విరమణ ఒప్పంద ఉల్లంఘనగా ఇరాన్ భావిస్తోంది. రెండో దఫా శాంతి చర్చలకు ఆసక్తి చూపడం లేదు . దౌత్య చర్చల విషయంలో అమెరికా నిజాయతీగా వ్యవహరించడం లేదని, యుద్ధాన్ని ఆపాలనే విషయంలో ఆ దేశానికి చిత్తశుద్ధి లేదని ఇరాన్ వ్యాఖ్యానించింది. కాగా, ఇరాన్ నౌకను అమెరికా స్వాధీనం చేసుకోవడాన్ని చైనా కూడా ఖండించింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇరు పక్షాలు గౌరవించాలని సూచించింది.

# రాజస్థాన్ రిఫైనరీలో భారీ అగ్నిప్రమాదం..

## ప్రారంభానికి 24 గంటల ముందు..

జైపూర్, న్యూస్‌వార్ ప్రతినిధి

రాజస్థాన్, బలోత్రా జిల్లాలోని పచ్‌పద్ర రిఫైనరీలో సోమవారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. రేపు (మంగళవారం) భారత ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ రిఫైనరీ ప్రారంభం కావాల్సి ఉంది. ఇలాంటి సమయంలో రిఫైనరీలో అగ్నిప్రమాదం జరిగింది. గాల్లో వందల అడుగుల ఎత్తు వరకు నల్లటి పొగ కమ్ముకుంది. పెద్ద సంఖ్యలో ఫైర్ ఇంజిన్లు రిఫైనరీ దగ్గరకు చేరుకున్నాయి. మంటలను ఆర్పటం కోసం తీవ్రంగా శ్రమిస్తున్నాయి. అగ్ని ప్రమాదం జరగడానికి గల కారణాలు తెలియరాలేదు. అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

### దేశంలోనే మొదటి రిఫైనరీ..

పచ్‌పద్ర రిఫైనరీకి 2013 సెప్టెంబర్ 22వ తేదీన కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ శంకుస్థాపన చేశారు. ఆ సమయంలో అశోక్ గెహ్లాట్ రాజస్థాన్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. 37,230 కోట్ల రూపాయల వ్యయంతో రిఫైనరీ పనులు మొదలయ్యాయి. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రధాని నరేంద్ర మోదీ 2018 జనవరి 16వ తేదీన ప్రాజెక్ట్ పనులను మరోసారి ప్రారంభించారు. హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, రాజస్థాన్ ప్రభుత్వం సంయుక్తంగా ఈ ప్రాజెక్ట్‌ను చేపట్టాయి. భారతదేశంలో మొదటి గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ రిఫైనరీ కమ్ పెట్రోకెమికల్ కాంప్లెక్స్ ఇదే కావటం విశేషం.

# నటి అనసూయపై అసభ్యకర పోస్టులు.. నిందితుడి అరెస్ట్

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

సోషల్ మీడియా వేదికగా మహిళా సెలబ్రిటీలను లక్ష్యంగా చేసుకుని వేధింపులకు పాల్పడుతున్న వారిపై పోలీసులు కొరడా ఝులిపిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రముఖ నటి, యాంకర్ అనసూయ భరద్వాజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ఓ నిందితుడిని అరెస్ట్ చేశారు. నిందితుడు నల్గొండ జిల్లాకు చెందిన చంటిగా గుర్తించారు. ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ ద్వారా అనసూయపై అత్యంత అసభ్యకరమైన వ్యాఖ్యలతో పోస్టులు పెట్టినట్లు అనసూయ తెలిపారు. తన వ్యక్తిత్వాన్ని హననం చేసేలా, గౌరవానికి భంగం కలిగించేలా పోస్టులు పెడుతున్నారని అనసూయ సైబర్ క్రైమ్ విభాగంలో ఫిర్యాదు చేశారు.

### పోలీసుల చర్యలు..

అనసూయ ఫిర్యాదును స్వీకరించిన సైబరాబాద్ పోలీసులు సాంకేతిక ఆధారాల సాయంతో నిందితుడిని గుర్తించారు. నల్గొండలో ఉన్న చంటిని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. ఈ నేపథ్యంలో సైబర్ క్రైమ్ పోలీసులు ప్రజలకు, నెటిజన్లకు పలు కీలక సూచనలు చేశారు. సోషల్ మీడియాలో ఎవరిపై అయినా అసభ్యకరమైన కంటెంట్, దూషణలు లేదా వ్యక్తిగత దాడులకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియాను విజ్ఞానానికి, సమాచార మార్పిడికి వినియోగించాలే తప్ప, ఇతరులను కించపరచడానికి వాడకూడదని సూచించారు. మహిళలను వేధించే వారిపై ఐటీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరించారు. సెలబ్రిటీలు తరచుగా ఇలాంటి వేధింపులకు గురవుతున్న నేపథ్యంలో.. అనసూయ ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయడంపై సినీ ప్రముఖులు, నెటిజన్ల నుంచి మద్దతు లభిస్తోంది.

# జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లోకి రావడం..హరీశ్ రావుకు ఇష్టం లేదు: ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల,

బీఆర్ఎస్ పార్టీలోని నేతలపై స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. సోమవారం జగిత్యాలలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీలో ముసలం మొదలైందన్నారు. ఈ రోజు జగిత్యాల వేదికగా జరుగుతున్న బీఆర్ఎస్ సభకు ఆ పార్టీ ఎమ్మెల్యే హరీశ్ రావు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ సభ జగిత్యాలలో జరుగుతుంటే.. హరీశ్ రావుకు ఢిల్లీకి ఏం పని అని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌లోకి జీవన్ రెడ్డి రావడం.. హరీశ్ రావుకు ఇష్టం లేదన్నారు. జీవన్ రెడ్డి ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ ఎదగదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, హరీశ్ రావులను ఉరి తీయాలని జీవన్ రెడ్డి అనలేదా? అని ప్రశ్నించారు. హరీశ్ రావుతో బీఆర్ఎస్‌లోని పలువురు ఎమ్మెల్యేలు మంతనాలు జరిపారని విమర్శించారు. తెలంగాణ వద్దన్న జీవన్ రెడ్డిని పార్టీలోకి ఎలా తీసుకుంటారంటూ బీఆర్ఎస్ నేతలను పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సూటిగా ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా.. తనకు సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదని జీవన్ రెడ్డి చాలా కాలంగా తీవ్ర ఆవేదనతో ఉన్నారు. ఇటీవల ఆయన ఆ పార్టీకి రాజీనామా చేశారు. బీఆర్ఎస్‌లోకి రావాలంటూ ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్.. స్వయంగా జీవన్ రెడ్డి నివాసానికి వెళ్లి ఆహ్వానించారు. అనంతరం ఎర్రవెల్లిలోని ఫాం హౌస్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో జీవన్ రెడ్డి సమావేశమయ్యారు. ఆ పార్టీలో చేరేందుకు జీవన్ రెడ్డి సుముఖత వ్యక్తం చేశారు. దీంతో ఏప్రిల్ 20వ తేదీన జగిత్యాల సభలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ ఆధ్వర్యంలో జీవన్ రెడ్డి కండువా కప్పుకోనున్నారు. ఈ నేపథ్యంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌పై విధంగా స్పందించారు.

### బీఆర్ఎస్ భవిష్యత్ అంధకారంలో ఉంది: ఎంపీ చామల

టి.జీవన్ రెడ్డి పార్టీలో చేరడం బీఆర్ఎస్ నేతలకు ఇష్టం లేదని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిఅన్నారు. జీవన్ రెడ్డిని ఎప్పుడూ హరీశ్ రావు పార్టీలోకి ఆహ్వానించలేదని గుర్తు చేశారు.

# మణిపుర్ మంటలకు బీజేపీనే కారణం: రాహుల్

కన్యాకుమారి: న్యూస్‌వార్ ప్రతినిధి

మణిపుర్‌లో తలెత్తిన తాజా ఉద్రిక్తతలపై బీజేపీ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తప్పుపట్టారు. మణిపుర్‌ను బీజేపీ మంటల్లోకి నెట్టిందని, అక్కడి మైతీ, కుకీ తెగల మధ్య ఘర్షణలకు అధికార పార్టీనే కారణమని అన్నారు. తమిళనాడులోని కలచేల్‌లో సోమవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. మణిపుర్ ప్రశాంతంగా ఉండే రాష్ట్రమని, అక్కడ మంటపెట్టారని, వందలాది మంది ప్రాణాలు కోల్పోయారని, ఇప్పటికీ అక్కడ పౌరయుద్ధం జరుగుతూనే ఉందని అన్నారు. మణిపుర్‌లోని ట్రోంగ్లావోబి ఆవాంగ్ లీకై ప్రాంతలో ఈనెల 7న జరిగిన మిలిటెంట్ దాడిలో ఐదేళ్ల బాలుడు, 5 నెలల చిన్నారి మరణించడంతో తీవ్ర ఉద్రిక్తతలు తలెత్తాయి. జనం ఆగ్రహంతో ప్రధాన రోడ్లను దిగ్బంధించారు. పలుచోట్ల హింసకు దిగారు. భద్రతా బలగాలు టియర్ గ్యాస్, స్మోక్ బాంబులతో ఆందోళనకారులను చెదరగొట్టారు.



### మణిపుర్ తరహాలోనే..

మణిపుర్ తరహాలోనే అన్ని రాష్ట్రాల్లో అధికారం గుప్పిట్లో పెట్టుకుని ఢిల్లీ నుంచి పాలించాలన్నదే బీజేపీ ఉద్దేశమని రాహుల్ అన్నారు. తమిళనాడులోనూ ఇప్పుడు అన్నాడీఎంకేను కంట్రోల్‌లో పెట్టుకుని ఢిల్లీ నుంచి పాలించాలనుకుంటోందని ఆరోపించారు. 'ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ అధికారాన్ని చేజిక్కించుకోవడం, ఢిల్లీ నుంచి పాలించడం బీజేపీ పని. ఇదే విషయాన్ని తమిళ ప్రజలకు చెప్పే ధైర్యం వాళ్లకు లేదు. అందువల్లే ఒకప్పుడు ఎంతో పేరున్న పార్టీని తన కంట్రోల్‌లోకి తీసుకుంది' అని రాహుల్ వ్యాఖ్యానించారు. తమిళనాడు ప్రగతిలో అన్నాడీఎంకే కీలకపాత్ర వహించిందని, అయితే ఇప్పుడు అదంతా గతమని, ఆపార్టీలో ఇప్పుడు ఉన్నదంతా శూన్యమేనని అన్నారు. బీజేపీకి ఒక ఉపకరణంగా మాత్రమే అన్నాడీఎంకే మిగిలిందన్నారు. ఆ పార్టీ నాయకత్వం అవినీతి కారణంగానే బీజేపీకి లొంగిపోయిందని విమర్శించారు. ప్రతి రాష్ట్రానికి సొంత వాణి ఉండాలని, ప్రజలే రాష్ట్రాన్ని పాలించుకోవాలని, ఈ సంప్రదాయాలన్నింటికీ బీజేపీ వ్యతిరేకమని అన్నారు. తమిళనాడులో ప్రజాపాలన సాగాలన్నదే తమ అభిమతమని చెప్పారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 23న జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# హైదరాబాద్ గచ్చిబౌలిలో అగ్నిప్రమాదం

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఈరోజు(సోమవారం) అగ్నిప్రమాదం సంభవించింది. అపార్ట్ మెంట్ సెల్లార్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో అపార్ట్‌మెంట్ మొత్తం దట్టమైన పొగ అలముకుంది. ఈ ఘటనలో ఇద్దరు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. సమాచారం అందిన వెంటనే అగ్నిమా పక సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. బిల్డింగ్ సెల్లార్‌లో షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగినట్లు అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో సెల్లార్‌లోని 15 ద్విచక్ర వాహనాలు అగ్నికి ఆహుతయ్యాయి. తీవ్ర అస్వస్థతకు గురైన ఇద్దరిని స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

# కేసీఆర్‌ను దగ్గర నుంచి చూస్తే కథేమిటో అర్థమవుతుంది: టీ పీసీసీ చీఫ్

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

కేసీఆర్ అనే పులి ఫాం హౌస్‌కే పరిమితమైందని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. పులి తిన్న ఆవుల గురించి బయటపెడతామని ఆయన స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్‌లో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. కేసీఆర్‌ను దగ్గర నుంచి చూస్తేనే జీవన్ రెడ్డికి ఆయన కథేమిటనేది అర్థమవుతుందన్నారు. జీవన్ రెడ్డి చేస్తున్న విమర్శలు ఆయన ఎమ్మెల్యే, ఎంపీగా పోటీ చేసినప్పుడు కనిపించ లేదా? అని ఆయన్ని సూటిగా ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి సభకు పోటీగా కేసీఆర్ సభ పెట్టారని ఆరోపించారు. రేవంత్ సభ 20 రోజుల ముందే ఫిక్స్ అయిందని గుర్తు చేశారు. కేసీఆర్‌కి మాది కౌంటర్ ప్రోగ్రాం కాదని కుండబద్దలు కొట్టారు. ఆశల పల్లకిలో ఊరేగించడం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కి అలవాటేనంటూ వ్యంగ్యంగా అన్నారు. జీవన్ రెడ్డికి కేసీఆర్ ఏం ఆశలు చూపించారో అంటూ ఎద్దేవా చేశారు. మేడిగడ్డలో కేసీఆర్ చేసిన మోసాలపై జీవన్ రెడ్డే తమకు పాఠాలు చెప్పారని ఈ సందర్భంగా టీ పీసీసీ చీఫ్ గుర్తు చేసుకున్నారు. అలాంటి జీవన్ రెడ్డి ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీకి కోరస్ ఇస్తున్నాడని విమర్శించారు. గతంలో కేకే, డీఎస్ లాగే జీవన్ రెడ్డి కూడా బాధపడుతారని చెప్పారు. రేవంత్ రెడ్డిని తెలంగాణ ప్రజలు కోరుకున్నారని స్పష్టం చేశారు. రేవంత్ పోవాలి మార్పు రావాలి అనే హక్కు ఎక్కడిది? జీవన్ రెడ్డికి అంటూ ఆయనపై పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నిప్పులు చెరిగారు.

# బిఆర్ఎస్ పార్టీ రెండుగా చీలిపోయే అవకాశం కనిపిస్తోంది: అడ్లూరి

హైదరాబాద్:

బిఆర్ఎస్ లో ముసలం మొదలైందని, వర్గపోరు జరుగుతోందని కాంగ్రెస్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత మొదటి నుండి బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు గురించి చెబుతూనే ఉన్నారని అన్నారు. ఈ సందర్భంగా అడ్లూరి మీడియాతో మాట్లాడుతూ.. ఏడాది తర్వాత మాజీ సిఎం కెసిఆర్ ఫాంహౌస్ నుంచి బయటకు వస్తున్నారని తెలియజేశారు. హరీష్ రావు జగిత్యాలకు రాకుండా ఢిల్లీ ఎందుకు వెళ్లారు? అని ప్రశ్నించారు. హరీష్ రావు ఢిల్లీ పర్యటన వివరాలు త్వరలో బయటకు వస్తాయని, బిఆర్ఎస్ పార్టీ రెండుగా చీలిపోయే అవకాశం కనిపిస్తోందని అన్నారు. అక్రమ డబ్బుతో జగిత్యాలతో జనసమీకరణ చేస్తున్నారని, మాజీ మంత్రి జీవన్ రెడ్డి భుజంపై తుపాకీ పెట్టి ప్రభుత్వాన్ని నిందించే యత్నం చేస్తున్నారని విమర్శించారు. సిఎం రేవంత్ రెడ్డిపై కుట్ర, అక్కసు, కుతంత్రం ఎందుకు? అని అడ్లూరి లక్ష్మణ్ ప్రశ్నించారు.



# 'బతికుండగా మీరు అధికారంలోకి రారు'.. హరీశ్‌పై మంత్రి తుమ్మల ఫైర్

ఖమ్మం,

మాజీ మంత్రి హరీశ్ రావుపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలు ప్రజలు తెచ్చుకున్న తెలంగాణలో ప్రజల ఆశలపై మట్టి కొట్టి మన్ను పోశారని ఆరోపించారు. రాజకీయ పార్టీలను మోసం చేసి, ప్రజలను వంచించి, వ్యవస్థలను దోచుకున్నారని విమర్శించారు. అవినీతి, అక్రమాలతో రాష్ట్రాన్ని రావణ కాష్టం చేశారని మండిపడ్డారు. అన్ని రాజకీయ పార్టీల విలువలను కాదని, పూర్వీకుల మాట పక్కన పెట్టి అహంకారంతో, దౌర్జన్యంతో పాలన చేశారని మంత్రి అన్నారు.

### హరీశ్ రావుకు ఒక్కటే పని...

ఒక్కొక్కరిపై వందల కేసులు పెట్టి, కబ్జా కోరులు కబ్జా చేసిన స్థలంలో మీటింగ్ పెట్టి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని తుమ్మల వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌లో కాలేశ్వరరావు అనే హరీశ్ రావు రాజకీయ భవిష్యత్తు అంధకారంలో ఉందని, ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో మాజీ మంత్రి మాట్లాడుతున్నారని విమర్శించారు. టీఆర్ఎస్‌లో గతంలో జరిగిన, ప్రస్తుతం జరుగుతున్న అవమానాలతో ఆయన మానసిక స్థితి సరిగా లేదన్నారు. హరీశ్ రావు మానసిక వేదనతో బాధపడుతున్నారని, అది దౌర్భాగ్యమో లేక మరేదైనా కావచ్చని మంత్రి అన్నారు. ఆయనకు ఒక్కటే పని.. ఎక్కడికి వెళ్లినా ఒకే ఆవు కథ, ఒకే రికార్డింగ్ క్యాసెట్ వినిపించడమని వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

### ఇంకా బీఆర్ఎస్‌కు బుద్ధి రాలేదు..

పదవి పోయిన బాధలో, అస్తిత్వంతో టీఆర్ఎస్ నాయకులు ఇతర పార్టీలను విమర్శిస్తున్నారని తుమ్మల తెలిపారు. 'మీ అహంకారంతో రాష్ట్రంలో వ్యవస్థలను సర్వనాశనం చేశారు. మీరు, మీ కుటుంబం, మీ తాబేదారులు రాష్ట్రాన్ని దోచుకున్నారు' అని ఆరోపించారు. ప్రజలు అధికారానికి దూరం పెట్టినా బీఆర్ఎస్‌కు బుద్ధి రాలేదని విమర్శించారు. సీతారామ సాగర్ ప్రాజెక్టు గురించి మాట్లాడే హక్కు బీఆర్ఎస్ లేదన్నారు. 'సీతారామ నా రాజకీయ ఆకాంక్ష.. నా జీవిత లక్ష్యం' అని స్పష్టం చేశారు. పూజ్యులు రాజశేఖర్ రెడ్డి దుమ్ముగూడెం పేరుతో పనులు చేపట్టారని.. ఆయన మరణానంతరం ఆగిపోయిందని చెప్పారు. కేంద్రం, సీడబ్ల్యూసీ అనుమతి లేకుండా రూ. 8 వేల కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. బ్యాలెన్స్ రిజర్వాయర్ ఉండాలంటే కాదని.. గోదావరినే రిజర్వాయర్‌గా చూపించారని ఆయన అన్నారు.

### కమీషన్ల కోసమే పనులు..

బీఆర్ఎస్ చేపట్టిన ప్రాజెక్ట్ డిజైన్ లోపభూయిష్టంతో, కమీషన్ల కోసం అవసరమైన పనులు మాత్రమే చేపట్టారని మంత్రి విమర్శించారు. తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి వంద కోట్లతో గోదావరి జలాలను వైరా రిజర్వాయర్‌లో నింపామన్నారు. సత్తుపల్లి టన్నెల్‌కు రేవంత్ రెడ్డి రూ. 1500 కోట్లు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. కనీసం హెడ్ వర్క్స్ లిఫ్ట్ కూడా బీఆర్ఎస్ పూర్తి చేయలేకపోయిందని.. వారి నిర్వాకంతో జూలూరు పాడు టన్నెల్‌కు ఫారెస్ట్ క్లియరెన్స్ తీసుకురావాల్సి వస్తోందని చెప్పారు.

### అన్నీ దోచుకున్నారు...

ఎన్నికల ముందు వందల పనులకు శంకుస్థాపన చేసి ప్రజలను మోసం చేశారని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి పెద్ద మనస్సుతో ఆ పనులన్నీ పూర్తి చేయిస్తున్నారని వివరించారు. హరీశ్ హెల్త్ మినిస్టర్‌గా తన పోర్ట్‌ఫోలియోలో సీఎం రిలీఫ్ ఫండ్ దండుకున్నారని, చివరకు దళిత బంధు కూడా దోచుకున్నారని ఆరోపించారు. 'మీ దోపిడీ, అవినీతిని గుర్తించి ప్రజలు మీకు చరమగీతం పాడారు. బతికి ఉండగా మీరు అధికారంలోకి రారు' అని స్పష్టం చేశారు. 'హరీశ్‌కు అక్కడ టీఆర్ఎస్‌లో స్థానం లేదు. మొన్న వరంగల్ మీటింగ్‌లో కూడా నిన్ను పక్కన పెట్టారు. కనీసం నీ ఫోటో కూడా వరంగల్‌లో లేదు. కాళేశ్వరరావు పేరు పెట్టుకున్న నీకు కాళేశ్వరం ప్రారంభోత్సవానికి కనీసం పిలుపు లేదు. అక్కడ నీకు చోటు లేదు. రెండేళ్ల క్రితం మంత్రివర్గంలో నీ పేరు లేదు' అని గుర్తు చేశారు.

# బీఆర్ఎస్‌లో జీవన్ రెడ్డి ఒక్క రోజు మాత్రమే వీఐపీ: ఎంపీ చామల కిరణ్ రెడ్డి

హైదరాబాద్,

మాజీ మంత్రి హరీశ్ రావు ఢిల్లీ టూర్‌పై ఎంపీ చామల కిరణ్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీలో ముసలం మొదలైందన్నారు. జీవన్ రెడ్డి పార్టీలో చేరడం బీఆర్ఎస్ నేతలకు ఇష్టం లేదన్నారు. జీవన్ రెడ్డిని ఎప్పుడూ హరీశ్ రావు పార్టీలోకి ఆహ్వానించలేదని తెలిపారు. జీవన్ రెడ్డి ఇంటికి కేటీఆర్ వెళ్లినప్పుడు హరీశ్ వెళ్లలేదని అన్నారు. రెండవ సారి జగిత్యాలకు వెళ్లినప్పుడు కేటీఆర్.. హరీశ్ రావు ఇంటికి వెళ్లి బ్రతిమిలాడి తీసుకువెళ్లారంటూ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ఇంటికి జీవన్ రెడ్డి వచ్చినప్పుడు కూడా హరీశ్ రావు వెళ్లలేదని ఎంపీ తెలిపారు. కవిత బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చి కొత్త పార్టీ పెట్టుకున్నారని అన్నారు. కేసీఆర్ సంవత్సరం తర్వాత ఫామ్‌హౌస్ నుంచి బయటకు వస్తుంటే హరీశ్ రావు ఢిల్లీ వెళ్లారంటూ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ భవిష్యత్తు అంధకారంలో ఉందన్నారు. హరీశ్ రావు ఢిల్లీలో ఎవరిని కలిసి మాట్లాడారు అనేది త్వరలో బయటకు వస్తుందన్నారు. హరీశ్ భవిషత్తు ప్రణాళికలు ఏంటి అనేది ప్రజలకు తెలుసన్నారు. జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరడం వలన లాభం కంటే నష్టమే ఎక్కువని ఎంపీ అన్నారు. జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరడం వాళ్ల కార్యకర్తలకే ఇష్టం లేదని తెలిపారు. జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా మాట్లాడారని విమర్శించారు.

వార్తా పత్రిక

**సంపాదకీయం...**

# వలస కార్మికులపై యుద్ధప్రభావం

**పశ్చిమాసియా లోని బహ్రాయిన్, కువాయిట్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియా,యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ తదితర దేశాల్లోని భారతీయ వలస కార్మికులు ఇరాన్ అమెరికా యుద్ధ బీభత్సం వల్ల ఉపాధి కోల్పోయి దిక్కుతోచక స్వదేశానికి తిరిగి తరలి వస్తున్నారు. గత మార్చి నుంచి తాము పనిచేస్తున్న పరిశ్రమలు మూతపడుతున్నాయి. యుద్ధం ప్రారంభమైన ఫిబ్రవరి 28 నుంచి 3,75,000 మంది వలస కార్మికులు తిరిగి స్వదేశానికి తరలి వచ్చేశారు. గల్ఫ్ కో ఆపరేషన్ కౌన్సిల్ (జిసిసి) దేశాల భారతీయ వలస కార్మికుల నుంచి ఏటా భారత్‌కు 45 బిలియన్ డాలర్లు వరకు చెల్లింపులు జరిగేవి. అంటే భారత్ లోని అంతర్గత చెల్లింపుల వెల్లువలో దాదాపు సగం.ఈ నిధులు భారత వాణిజ్యంలో గణనీయంగా లోటును తీర్చేవిగా ఉంటున్నాయి. అయితే యుద్ధం నుంచి ఈ పరిస్థితి మారిపోయింది. వలస కార్మికుల నుంచి స్వదేశానికి నిధులు రావడం ఆగిపోయింది. విదేశాల్లో ఆర్థిక మాంద్యం, ఉపాధి కోల్పోవడం వల్ల కార్మికులు డబ్బు పంపలేని పరిస్థితి ఏర్పడింది. దీనిని ఒక విధంగా 'విదేశీ మారక ద్రవ్య సంపీడనం' అని వ్యవహరిస్తున్నారు. డబ్బు రాకపోవడంతో స్వదేశం భారత్‌లో ఉన్నవారు ఉపాధి కోసం వెదుక్కుంటున్నారు.**

ఇది కుటుంబాల జీవన ప్రమాణాలను, దేశ ఆర్థిక స్థిరత్వాన్ని, స్థానిక మార్కెట్లను కుదిపేసే నిజమైన ఆర్థిక సంక్షోభం. ఇది కేవలం ప్రభుత్వ సంక్షేమ గణాంకాలతో పరిష్కారమయ్యేది కాదు. కేరళ, ఉత్తరప్రదేశ్, బీహార్, రాజస్థాన్, గ్రామీణ జీవన ఆర్థిక పరిస్థితికి పెద్ద దెబ్బ. ఇంటి ఖర్చులకు, ఆస్తుల పెట్టుబడికి, పిల్లల చదువుకు తగిన ఆర్థికస్తోమతు లేకపోవడం వంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇదిలా ఉండగా అసంఘటిత కార్మికులు తీవ్ర పేదరికం లోకి నెట్టబడుతున్నారు. ఎల్‌పిజి వినియోగంలో 60% భారత్ దిగుమతి పైనే ఆధారపడుతోంది. ఈ మొత్తంలో 90% హర్మూజ్ జలసంధి ద్వారానే రవాణా అవుతోంది. మార్చి మొదటి వారంలో ఈ రవాణా మార్గం తీవ్ర ఒత్తిళ్లకు గురి కావడంతో సరకుల రవాణాకు, సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో అసంఘటిత కార్మికులు 40కోట్ల మంది కార్మికులు పేదరికం లోకి నెట్టబడ్డారు. కేంద్ర ప్రభుత్వం వలస కార్మికుల కోసం ఐదు కిలోల గ్యాస్ సిలిండర్లు దాదాపు 30,000 వరకు పంపిణీ చేస్తున్నా నమోదిత గృహ కనెక్షన్ల ద్వారానే ఈ పంపిణీ సాగుతుండడంతో వివిధ పరిశ్రమల్లో పనిచేసే వలస కార్మికులకు ఇవి చేరడం లేదు. దేశ తయారీ రంగానికి సంబంధించి వస్త్ర పరిశ్రమలు, నిర్మాణ రంగంలో కోట్లాది మంది వలస కార్మికులు పని చేస్తున్నారు. వస్త్ర పరిశ్రమలో సింథటిక్ ఫైబర్స్, డైస్, కోటింగ్‌లను వినియోగిస్తుంటారు. వీటికి పెట్రో కెమికల్స్ ముడి సరకులు. దీనికి తోడు నాఫ్తా, ఎల్‌పిజి, నిల్వల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ఉత్పత్తుల ధరలు కూడా అమాంతంగా పెరిగాయి. వస్త్రాల తయారీ యూనిట్లు ఏవైనా అధికారికంగా మూసివేసే ముందు కార్మికులు పనిచేసే షిఫ్టులను తగ్గిస్తుంటారు. ఉత్పత్తులు తగ్గడమే కాక, వేతనాలు సరిగ్గా చెల్లించలేని పరిస్థితి ఏర్పడుతుంది. ఫలితంగా ఫ్యాక్టరీలు మూతపడటానికి దోహదం చేస్తుంది. వ్యవసాయం తరువాత వలస కార్మికులకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పించే రంగం నిర్మాణ రంగమే. పెట్రోల్ ఆధారిత మెటీరియల్ ధరలు పెరగడంతో ఇంధనానికి సంబంధించిన ఇతర సమస్యలు తలెత్తి నిర్మాణానికి కావలసినవేవీ అరుదైపోతున్నాయి. ఉదాహరణకు గుజరాత్‌లో నిర్మాణరంగం లోని కార్మికులు అనిశ్చితిని ఎదుర్కొంటున్నారు. పోర్టు పనుల్లో పనిచేసే వారు, రవాణా రంగంలో పనిచేసేవారు దాదాపు లక్ష మంది కార్మికులు పని దొరకుతుందో లేదో అన్న సందేహంతో హోలీ పండగ తరువాత పనుల్లోకి రావడం లేదు. వ్యవసాయ రంగానికి సంబంధించి యూరియా ఉత్పత్తికి సహజవాయువు (నేచరల్ గ్యాస్) ఎంతో అవసరం. గ్యాస్ ధరలు పెరగడంతో వ్యవసాయ ఉత్పత్తుల ధరలతో సంబంధం లేకుండా యూరియా ఉత్పత్తుల ధరలు, ఆహార రిటైల్ మార్కెట్‌లో ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. వలస కార్మికుడు ఒక పక్క ఎక్కువ ధరతో ఎల్‌పిజిని కొనుక్కోవలసి రావడం, మరో వైపు ఎక్కువ ధరలకు ఆహారాన్ని కొనుగోలు చేయడం తప్పడం లేదు. ఈ ఆర్థిక పరిణామాలు అర్బన్ లోను, గ్రామీణ ప్రాంతాల్లోనూ తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. అర్బన్ ఏరియాల్లోని పరిశ్రమలు కార్మికుల కొరతతో అల్లాడుతుండగా, తిరిగి స్వగ్రామాలకు తరలివస్తున్న వలస కార్మికులకు గ్రామాల్లో ఉపాధి దొరకడం లేదు. దీంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఒత్తిడి పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ దౌత్యమార్గాల ద్వారా హర్మూజ్ జలసంధి ద్వారా చిక్కుకుపోయిన ఎనిమిది ఎల్‌పిజి ట్యాంకర్లను దేశానికి రప్పించగలగడం కొంతవరకు మేలు బాట అవుతుంది. స్వదేశీ ఎల్‌పిజి ఉత్పత్తి దాదాపు 40%



పెరిగింది. రిఫైనరీలు తమ సామర్థ్యాన్ని మించి ఆపరేషన్ చేస్తున్నాయి. వీటన్నిటివల్ల దేశంలో తయారీ, నిర్మాణ రంగాల్లో సరఫరాకు ఆటంకాలు కొంతవరకు నివారించగలిగే పరిస్థితి ఏర్పడుతోంది. ఇక మూడవ శ్రేణి ఆర్థిక పరిణామాలకు అంటే పరిశ్రమలు మూతపడడం, పెట్టుబడులు వేరే దేశానికి తరలిపోవడం, నైపుణ్యాలు తగ్గిపోవడం వంటి వ్యవస్థాగత మార్పుల్లో తగిన స్పందనలు రావలసి ఉందని భావిస్తున్నారు. వలస కార్మికులు తమ ఇళ్లకు తరలిపోయే పరిస్థితి రాకుండా పాలనా పరమైన విధానాలతో ఆయా పరిశ్రమలను పర్యవేక్షించడం తప్పనిసరి. వేతనాలకు గ్యారంటీ కల్పించడంతోపాటు పునరావాసం కల్పించడం వంటి చర్యలు తక్షణం చేపట్టవలసి ఉంది.

# మూడుసార్లు గోదావరి పుష్కరాలు నిర్వహించే అదృష్టం

**పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి చేస్తాం**

**రాజధాని అమరావతి రైతుల త్యాగం మరువలేనిది**

**రాష్ట్రంలో గొడ్డలి పార్టీ అభివృద్ధిని అడ్డుకుంటోంది**

**మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో చంద్రబాబు**

**నిడదవోలు,**

గోదావరి పుష్కరాలను వచయ్చే యేడు బ్రహ్మాండంగా నిర్వహిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అప్పటిలోగా పోలవరం పూర్తి చేస్తామని అన్నారు. గోదావరి పుష్కరాలను మూడోసారి నిర్వహించే అదృష్టం తనకే దక్కిందని అన్నారు. పుష్కరాల కంటే ముందుగానే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామని అన్నారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన 50 ఏళ్ల రాజకీయ జీవితంలో, 2024లో వచ్చిన మెజార్టీ ఎప్పుడూ చూడలేదని ప్రస్తావించారు. తెలిపారు. అమరావతి రాజధానిగా కేంద్రం ఓ బిల్లు తెచ్చిందని పేర్కొన్నారు. అమరావతి రైతుల త్యాగం మరువలేనిదన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో అన్న క్యాంటీన్లు మూసేసి, పేదలకు అన్నం లేకుండా చేశారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో గొడ్డలి పార్టీ ఉందని.. పేదల సమస్యలు పట్టవని ధ్వజమెత్తారు. పేదలకు కడుపునిండా అన్నం పెట్టడానికి జగన్ అండ్ కోకు మనసొప్పదని విమర్శించారు. పేదలకు అన్నం పెట్టలేని పార్టీలు ఉన్నా ఒక్కటే.. లేకున్నా ఒక్కటేనని ఆగ్రహించారు. అందరినీ నరుకుతామని చెప్పి, నరబలి ఇస్తామని ఆ పార్టీ శ్రేణులు అంటున్నాయని దుయ్యబట్టారు. ఇక్కడ ఉన్నది 1995 సీబీఎన్.. ఆ గొడ్డలి పార్టీ ఆగడాలను సాగనివ్వనని సీఎం హెచ్చరించారు. ఆడబిడ్డలను చట్టసభల్లో చూడాలనేదే తన ఆకాంక్ష అని చెప్పుకొచ్చారు. మహిళలకు వ్యతిరేకంగా పనిచేసే పార్టీలు మనుగడ సాగించలేకుండా చేయాలని అన్నారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని బాగు చేసే బాధ్యత తాను తీసుకుంటానని ఎన్నికల ముందు చెప్పానని తెలిపారు. 'మన ఇల్లు - మన వీధి - మన ఊరు' అనే ఆలోచన ప్రజలకు రావాలని సూచించారు. స్వచ్ఛాంధ్ర కోసం 15 నెలలుగా కష్టపడుతున్నానని పేర్కొన్నారు. ఈ శనివారం 'జలధార జలహారతి' అనే థీమ్‌తో ముందుకు వచ్చానని.. వంద రోజులు కార్యాచరణతో పనిచేస్తానని స్పష్టం చేశారు. త్వరలోనే రాష్ట్రంలో నూటికి నూరు శాతం చెత్తను సేకరించే బాధ్యతను తీసుకుంటామని తెలిపారు. చెత్తే మన సమస్య.. మన ఆరోగ్యానికి సమస్య అని చెప్పారు. 13 నగరాల్లో స్వీపింగ్ యంత్రాలు తెస్తున్నామని.. టెండర్లు పిలిచామన్నారు. సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్నామని వెల్లడించారు. సూపర్ సిక్స్ ను సూపర్ హిట్ చేశామని ఉద్ఘాటించారు. ప్రతీనెల పేదల సేవలో 60 లక్షల మందికి, ఏడాదికి రూ.33వేల కోట్లతో పెన్షన్లు ఇస్తున్నామని వివరించారు. అక్వాకల్చర్‌ను పరిశ్రమగా తీసుకెళ్లాలని సూచించారు. అక్వా కల్చర్‌తో కొంత కాలుష్య సమస్యలు వస్తున్నాయని ప్రస్తావించారు. ఆ కాలుష్యం లేకుండా చర్యలు తీసుకుని, అక్వాను అభివృద్ధి చేస్తామని చెప్పుకొచ్చారు. సీఎం చంద్రబాబు నిడదవోలు పర్యటనలో తక్కువ అభివృద్ధి చూపించిన శాఖల పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా





Image tweeted by @ncbn

అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. త్వరలోనే ఆకస్మిక తనిఖీలకు వస్తానని తెలిపారు. బాగా పనిచేస్తే అభినందిస్తానని.. లేకపోతే పని నేర్పిస్తానని.. అప్పటికీ బాగాలేకపోతే.. ఇక బాగుండదని హెచ్చరించారు. అధికారులు, తాను ప్రజలకు సేవకులం మాత్రమేనని.. పెత్తందార్లం కామని స్పష్టం చేశారు. కొన్ని శాఖలకు వ్యసనాలు ఉన్నాయని.. ఆ వ్యసనాలు పోవాలని సీఎం చంద్రబాబు మందలించారు. కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, కందుల దుర్గేశ్‌లు పాల్గొన్నారు.

# మహిళలను మోసం చేయడంలో కాంగ్రెస్ ఫస్ట్

**ఇప్పటికే 30 ఏళ్లుగా మోసం చేస్తోంది**

**మహిళా బిల్లును అడ్డుకోవడం దుర్మార్గం**

**నిడదవోలులో ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో నిరసన**

**ర్యాలీలో పాల్గొన్న చంద్రబాబు కాంగ్రెస్‌పై ధ్వజం**

**నిడదవోలు,**

మహిళలను మోసం చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటైపోయిందని సీఎం చంద్రబాబు విమర్శించారు. ఇప్పటికే 30 ఏళ్లు కాంగ్రెస్ మోసం చేసిందని, మహిళా రిజర్వేషన్లు ఎప్పుడు అమలవుతాయో ఆ దేవుడికే తెలియాలని వ్యాఖ్యానించారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోవడంతో మహిళా రిజర్వేషన్ల అమలు 2034కి వెళ్తుందని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ఇండియా కూటమి వ్యతిరేకించినందుకు నిరసనగా శనివారం నిడదవోలులో ఎన్డీఏ కూటమి పక్షాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో సీఎం చంద్రబాబు, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మంత్రులు నిమ్మల రామ్మోహన్ నాయుడు, క ందుల దుర్గేశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు. మహిళలు సరిగా చేయలేరని కొందరు విమర్శిస్తున్నారని, ఆడబిడ్డలే మగవారికంటే ఎక్కువగా సంపాదిస్తున్నారంటే అది మహిళల శక్తి కాదా అని అన్నారు. తల్లికి వందనం, స్త్రీ శక్తి కార్యక్రమాల ద్వారా మహిళలకు చేయూతనిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్, మిత్రపక్షాలు సహకరిస్తే మహిళా బిల్లు ఆమోదం పొందేది. మహిళా బిల్లును ఎందుకు ఆమోదించలేదో చెప్పాలని విపక్షాలను నిలదీస్తున్నా. 1996లో దేవెగౌడ హయాంలో బిల్లుకు కాంగ్రెస్ మద్దతిచ్చినా వాళ్లు ఒప్పుకోలేదు. ఆ తర్వాత నాలుగుసార్లు బిల్లు వచ్చినా ఆమోదం పొందకుండా కాంగ్రెస్ అడ్డుకుంది. యూపీఏ హయాంలో రాజ్యసభలో బిల్లు ఆమోదించారు. రాజ్యసభలో భాజపా సమర్థించింది.. మరి అప్పుడు లోక్‌సభలో ఎందుకు తీసుకురాలేదు. అప్పుడే లోక్‌సభలో తీసుకువచ్చి ఉంటే ఆ క్రెడిట్ కాంగ్రెస్‌కే దక్కేది కదా అని అన్నారు. 2023లో మహిళా బిల్లు వచ్చినా.. 2026లో జనగణన జరగాల్సి ఉంది. జనగణన, డీలిమిటేషన్ తర్వాత మహిళా బిల్లుపై ముందుకెళ్లాలి. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని ఆరోపిస్తున్నారు. వాజ్‌పేయీ హయాంలో 1971 జనాభా లెక్కల ప్రకారం ముందుకెళ్లారు. ప్రజలను తప్పుదోవ పట్టించి మహిళలకు రిజర్వేషన్లు దక్కకుండా చేశారు. ఇది దేశద్రోహం.. మహిళలకు చేసిన దగా, మోసమని హెచ్చరిస్తున్నా అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా సాధికారతలో ఏపీ ముందంజలో ఉందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తే కాంగ్రెస్ అడ్డుపడిందని పేర్కొన్నారు. ఈ పోరాటానికి దేశవ్యాప్త నిరసన నిడదవోలు నుంచి మొదలైందని తెలిపారు. నిడదవోలు పర్యటన చరిత్రలో నిలిచిపోతుందని చెప్పుకొచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2023లో తీసుకువచ్చారని సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. ఈ బిల్లు అమల్లోకి రావాలంటే, 2026లో జనగణన జరగాల్సి ఉందని తెలిపారు. అలాంటి బిల్లుకు ఇండియా కూటమి నేతలు ఎందుకు మద్దతు ఇవ్వలేదని నిలదీశారు. దక్షిణాది రాష్ట్రాలకు నియోజకవర్గాల పునర్విభజన బిల్లుతో నష్టం జరుగుతోందని ఇండియా కూటమి నేతలు అంటున్నారని.. ఈ విషయంలో ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమాధానం చెప్పారని తెలిపారు. ప్రస్తుత పరిణామాలు చూస్తుంటే తనకు బాధ వేస్తోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మహిళలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు, సమాన ఆస్తి హక్కును దివంగత మాజీ సీఎం నందమూరి తారక రామారావు కల్పించారని ఉద్ఘాటించారు. ఏపీ డ్వాక్రా మహిళలు దేశ వ్యాప్తంగా నెంబర్ వన్‌గా పనిచేస్తున్నారని ప్రశంసించారు. వరకట్న సమస్య పోయిందని చెప్పుకొచ్చారు. ఆడబిడ్డలే భర్త కంటే ఎక్కువ సంపాదిస్తున్నారంటే, అది ఆడబిడ్డల శక్తి అని తెలిపారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు అనుకుని ఉంటే మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్‌లో పాసయ్యేదని.. కానీ ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు.

# రాముడిపై నోరు పారేసుకున్న ప్రకాశ్ రాజ్

**నటుడి వ్యాఖ్యలపై తీవ్ర దుమారం**

**మండిపడ్డ జనసేన నేత నాగబాబు**

**అమరావతి**

ఇటీవల కేరళ సాహిత్యోత్సవంలో ప్రకాశ్ రాజ్ రామాయణం గురించి చేసిన వ్యాఖ్యలు చినికి చినికి గాలివానగా మారుతున్నాయి. రాముడు ఉత్తరాది కూలీ అని, దక్షిణాదికి వలస వచ్చాడని దుర్మార్గపు వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో పలు ప్రాంతాలలో ఆయనపై రామభక్తులు కేసులు వేస్తున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డ్ సభ్యులు భానుప్రకాశ్ రెడ్డి సైతం ప్రకాశ్ రాజ్‌పై పరువునష్టం దావా వేసి, లీగల్ నోటీసులు పంపారు. ఆయన సహ నటీనటులు ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలను ఖండిస్తున్నారు. మరికొందరైతే ప్రకాశ్‌రాజ్ నటిస్తున్న సినిమాలను బాయ్‌కాట్ చేయాలని పిలుపు నిస్తున్నారు. ప్రకాశ్ రాజ్‌ను సినిమాల నుండి తొలగించాలని సోషల్ మీడియా వేదికగా కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రముఖ నటుడు, నిర్మాత, జనసేన శాసనమండలి సభ్యులు నాగబాబు సైతం ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలపై పరోక్షంగా స్పందించారు. ట్విట్టర్ వేదికగా ఆయన తన మనసులోని భావాలను వ్యక్తం చేశారు. 'శ్రీరాముడు కేవలం హిందువుల దేవుడు మాత్రమే కాదు. ఆయన ధర్మానికి ప్రతీక. ఆయనను అవమానించడం లేదా తగ్గించాలని చూడటం ధైర్యం కాదు… అహంకారం! మానసిక అంధత్వం వల్ల జరిగే పొరపాటు అది' అని అన్నారు.రాముడిని ఎగతాళి చేసేవారు తమని తాము నష్టపర్చుకుంటున్నారని, అజేయమైన ధర్మాన్ని కాపాడే శక్తులు నిరంతరం పని చేస్తుంటాయని నాగబాబు అభిప్రాయ పడ్డారు. చరిత్రలో న్యాయానికి వ్యతిరేకంగా నిలిచినవారు పతనమయ్యారని, అదే విధంగా రాముడిపై విషం చిమ్మే వారి భవిష్యత్తు కూడా అదే అవుతుందని నాగబాబు అన్నారు. 'రాముడి పేరే ఓ కవచమని, ఆయన కథ ఖడ్గమని, ఆయన ఉనికి నాగరికతకు అచంచలమైన కోట' అని నాగబాబు ఆ పోస్ట్‌లో పేర్కొంటూ, ఇన్ డైరెక్ట్‌గా ప్రకాశ్ రాజుకు స్ట్రాం÷-రగ్ కౌంటర్ ఇచ్చారు. తాజాగా ప్రకాశ్ రాజ్‌ను ఉద్దేశించి నాగబాబు మరో ట్వీట్‌ను పోస్ట్ చేశారు. 'ప్రకాశ్ రాజ్‌గారూ మీరు… నాస్తికుడినని చెప్పారు. అయితే మీ తల్లి అంత్యక్రియలను ఆవిడ విశ్వాసాన్ని పరిగణనలోకి తీసుకుని క్రైస్తవ పద్ధతిలో మీరు నిర్వహించారు. అది కొడుకుగా మీ బాధ్యత అని మేం గౌరవించాం. అదే భావనతో మీరు కోట్లాదిమంది నమ్మకాన్ని గౌరవించాలి. నాస్తికత్వం అంటే దేవుళ్ళను లేదా విశ్వాసాలను ఎగతాళి చేయడం కాదు. అది ఒక తార్కిక ఆలోచనా విధానం. హిందూమతం మాత్రమే నాస్తికత్వాన్ని కూడా ఓ తాత్విక ఆలోచనగా అంగీకరిస్తుంది. అలాంటి సంప్రదాయాన్ని నిర్లక్ష్యం చేయడం తార్కికత కాదు… అగౌరవపర్చడం. ఇతర దేశాల్లో అయితే ఇలాంటి మాటలు చెప్పినందుకు మీరు తీవ్రమైన ఇబ్బందులకు లోనయ్యేవారు. నేను మీ గురించి చేస్తున్న చివరి వ్యాఖ్య ఇదే. ఇక మీదట మీదో వాదించను' అని నాగబాబు తెలిపారు. మరి దీనిపై ప్రకాశ్ రాజ్ ఎలా స్పందిస్తాడో చూడాలి.

# కాంగ్రెస్‌కు ఉద్యోగుల ఉసురు తప్పదు

**హైదరాబాద్,**

తెలంగాణలో ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులను ఇబ్బందులపాలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉసురు తగులుతుందని ఉద్యోగ సంఘాల జేఏసీ మాజీ నేత , జి దేవీ ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగులు,ఉపాధ్యాయుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిందని, ఏ ఒక్క హామీ అమలుకు నోచుకోలేదని ఆరోపించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఉద్యోగులకు 5 డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని,సీపీఎస్ రద్దుపై ఇప్పటి వరకు కమిటీ వేయలేదని విమర్శించారు.ఉద్యోగులకు డిజిటల్ హెల్త్ కార్డులు ఏమయ్యాయని ప్రశ్నించారు. రిటైర్డ్ ఉద్యోగులు 86 మంది చనిపోయారని,రిటైర్డ్ ఉద్యోగులకు చావు పరిష్కారం అయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు ఉద్యోగులకు ఇవ్వాల్సిన రూ. 14 వేల కోట్లు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగుకు హైకోర్టు మెట్లు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల చనిపోయిన రిటైర్డ్ ఉద్యోగులకు కోటి 20 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల్లో ఆంధ్రా పెత్తనం నడుస్తోందని, ఎక్సైజ్ శాఖలో కమిషనర్ వేధింపులు తట్టుకోలేక తెలంగాణ ఉద్యోగి ఆత్మహత్యాయత్నం చేశారని వెల్లడించారు.

న్యూస్ వార్

వార్తా పత్రిక


# చౌటుప్పల్ లో చంద్రబాబు జన్మదిన వేడుకలు



**చౌటుప్పల్ న్యూస్ వార్ :**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి 76వ జన్మదిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు స్థానిక శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాద వినియోగముచేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల మండల అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ నాయకునిగా ఎన్టీఆర్ నాయకత్వంలో పనిచేస్తూ ఎన్టీఆర్ అడుగుజాడల్లో పార్టీని బలపేతం చేసి ఈరోజు భారతదేశ చరిత్రలో నిలిచిన మహోన్నత వ్యక్తి అని ఆ మహా నాయకుడూ తన నాయకత్వంలో ఉభయ తెలుగు రాష్ట్రాలలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసి దేశ రాజకీయాల్లో తనదంటూ పట్టును సాధిస్తూ ముందుకు వెళ్లాలని వీరికి భగవంతుడు ఆయురారోగ్యాలు కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేష్ గౌడ్ తెలుగు యువత అధ్యక్షులు బోదుల గణేష్ మరియు నల్ల పర్వతాలు యాదవ్ గుమ్మడి అంజిరెడ్డి ఆరగొని అశోక్ గౌడ్ పాశం రఘుపతి యాట వెంకటేశం తడక కోటేష్ గోషిక పాండు అశోక్ గౌడ్ గోవిందా చారి కలమ్మ ఆకుల శంకరయ్య అంజిరెడ్డి సింగిరెడ్డి సురేందర్ రెడ్డి గుర్రం యాదగిరి అంతటి కిష్టయ్య సాయి లక్కారం వెంకటేశం సంజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# నేతకార్మికుల వైద్య శిబిరాన్ని ప్రారంభించిన చౌటుప్పల్ చైర్పర్సన్



**న్యూస్ వార్ చౌటుప్పల్:**

స్థానిక మార్కండేయ ఆలయ ప్రాంగణంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మున్సిపాలిటీలో ఉన్నటువంటి చేనేత కార్మికులకు ఆరోగ్య భద్రత వైద్య శిబిరాన్ని మున్సిపాలిటీ చైర్పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్ ప్రారంభించారు. వైద్య పరీక్షలు చేసిన అనంతరం ఉచిత మందులు అందజేశారు, ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు డాక్టర్ సుమన్ కళ్యాణ్ డాక్టర్ కాటమరాజు, వైద్య సిబ్బంది, మరియు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, కౌన్సిలర్ దేప రమ్య రాజు, పిల్లల మర్రి మధుసూదన్, చేనేత కార్మికులు,వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.,

## చౌటుప్పల్ లో చంద్రబాబు జన్మదిన వేడుకలు

చౌటుప్పల్ న్యూస్ వార్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి 76వ జన్మదినోత్సవ సందర్భంగా చౌటుప్పల తెలుగుదేశం పార్టీ నాయకులు స్థానిక శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పంపిని చేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల మండల అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య మాట్లాడుతూ ఎన్టీఆర్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ నాయకునిగా చంద్రబాబు నాయుడు పార్టీని బలపేతం చేసి ఈరోజు భారతదేశ చరిత్రలో తిరుగులేని నాయకునిగా నిలిచిన మహోన్నత వ్యక్తి అని. ఆ మహా నాయకుడు తననాయకత్వంలో ఉభయ తెలుగు రాష్ట్రాలలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసి దేశ రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకుంటూ ముందుకు వెళ్లాలని వారికి భగవంతుడు ఆయురారోగ్యాలు కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేష్ గౌడ్ తెలుగు యువత అధ్యక్షులు బోదుల గణేష్ మరియు నల్ల పర్వతాలు యాదవ్ గుమ్మడి అంజిరెడ్డి ఆరగొని అశోక్ గౌడ్ పాశం రఘుపతి యాట వెంకటేశం తడక కోటేష్ గోషిక పాండు అశోక్ గౌడ్ గోవిందా చారి కలమ్మ ఆకుల శంకరయ్య అంజిరెడ్డి సింగిరెడ్డి సురేందర్ రెడ్డి గుర్రం యాదగిరి అంతటి కిష్టయ్య సాయి లక్కారం వెంకటేశం సంజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు



# ఫసల్‌వాదిలో వైభవంగా మహామేరు దేవాలయ ఆద్యశిలాస్థాపనోత్సవం...

## పూజా కార్యక్రమాలలో పాల్గొన్న నీలం మధు..



సంగారెడ్డి మండలం ఫసల్‌వాది లోని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం ప్రాంగణం నేడు ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతోంది. అక్షయ తృతీయ పర్వదినాన్ని



పురస్కరించుకుని, పీఠాధిపతులు బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి గారి దివ్య పర్యవేక్షణలో అత్యంత అరుదైన 'మహామేరు దేవాలయ' నిర్మాణానికి ఆద్యశిలాస్థాపనోత్సవం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ పాల్గొన్న ఈ ఉత్సవాలు వేద మంత్రోచ్చారణలు, భక్తుల జయజయధ్వానాల మధ్య శాస్త్రోక్తంగా కొనసాగుతున్నాయి. సోమవారం ఉదయం 8:01 గంటలకు గణపతి పూజ మరియు గురుపూజతో ఉత్సవాలు అంకురార్పణ జరుపుకున్నాయి. అనంతరం భక్తులందరూ కలిసి సామూహికంగా నిర్వహించిన శతావర్తన హనుమాన్ చాలీసా పారాయణంతో ఆ ప్రాంతమంతా భక్తి భావాన్ని నింపింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పుణ్యాహవాచనం, వాస్తుపూజ, నవకుంభ ఆవాహనము, పంచశిలా సంస్కారం మరియు అఘోర హోమం వంటి క్రతువులను వేద పండితులు శాస్త్రీయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహేశ్వర సిద్ధాంతి మాట్లాడుతూ, భూమి పూజ నుండి శిఖర ప్రతిష్ఠ వరకు అత్యంత కచ్చితమైన ధర్మశాస్త్ర ప్రమాణాలతో ఈ దేవాలయాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఆద్యశిలలపై భక్తులు స్వయంగా బీజాక్షరాలు లిఖించడం ద్వారా వారి వంశాభివృద్ధి జరుగుతుందని, పంచ మహాపాపాలు తొలగి అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని ఆయన ఆకాంక్షించారు. సాయంత్రం వేళల్లో అమ్మవారి గర్భాలయ ప్రవేశం, ఆద్యశిలాస్థాపన (పంచశిలేష్టికాన్యాసం) వంటి ప్రధాన ఘట్టాలు జరగనున్నాయి. ఈ చారిత్రాత్మక నిర్మాణానికి దేవాలయ స్థపతులు శ్రీ జి. సుబ్రహ్మణ్యం, ఎస్. సెంథిల్ హేమంతాచార్యులు తమ నైపుణ్యాన్ని అందిస్తున్నారు. ఈ పూజ కార్యక్రమాలలో పాల్గొంటున్న నీలం మధు కు ఆలయ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఈ మహత్తర కార్యక్రామానికి భారీగా తరలివచ్చిన భక్తుల కోసం నిర్వాహకులు అన్నప్రసాద వితరణ తీర్థప్రసాదాల ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు..

# ప్రజావాణికి 28 ఫిర్యాదులు ;

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి ;

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.**





ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. కలెక్టర్ సోమవారం ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను కలెక్టర్ అదనపు కలెక్టర్ కు సమర్పించగా, ప్రజల ఫిర్యాదులను సమస్యలను సావధానంగా విన్న కలెక్టర్ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 28 ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ ఫణీంద్ర రెడ్డి అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 'పరిశుభ్రతే ఆరోగ్యం'.. మైనార్టీ కళాశాల పరిసరాలు శుభ్రంగా ఉంచండి ;

**– మైనార్టీ అధికారి ఎం.ఏ. రషీద్ ఆదేశాలు**

నారాయణపేటలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని మైనారిటీ అధికారి ఎం.ఏ. రషీద్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా సోమవారం కళాశాలను సందర్శించిన ఆయన, స్నానాల గదులు, మరుగుదొడ్లు, వంటగది, ప్రాంగణాలను దశ దశల వారీగా పరిశీలించారు. ఇంపాక్ట్ క్రాష్ కోర్స్ విద్యార్థులతో మాట్లాడుతూ, "పరిశుభ్రతే ఆరోగ్యానికి మొదటి ఆధారం. మరుగుదొడ్లు, ప్రాంగణాలు కచ్చితంగా శుభ్రంగా ఉండాలి" అని హైలైట్ చేశారు. ప్రిన్సిపల్ జగదీశ్‌రెడ్డి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్న సందర్భంలో ఈ చర్యలు చేపట్టారు. భవిష్యత్తులో రెగ్యులర్ చెక్‌లు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు,

**జిల్లాలో జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు,**



మొదటి విడత దరఖాస్తులకు ఈనెల 23 చివరి తేదీ, నాగర్ కర్నూలు జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ చైర్మన్డ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,జిల్లాలో నిబద్ధతతో పనిచేస్తున్న నిజమైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేస్తామని నాగర్ కర్నూల్ జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ చైర్మన్డ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ స్పష్టం చేశారు. నూతనంగా ఏర్పాటైన జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు పి విజయ్ కుమార్, యం చంద్రశేఖర్ రావు, సాయిలు సాగర్, కే ప్రదీప్ కుమార్, దస్తగిరి, ముబీన్ అహ్మద్, సురేష్ కుమార్, పి వెంకటస్వామి, ఎం శ్రీనివాసులు, నేతాజీ గౌడ్, సోమవారం సాయంత్రం కలెక్టరేట్లోని తన ఛాంబర్లో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ......, అక్రిడిటేషన్ల జారీ ప్రక్రియలో పారదర్శకతకు పెద్దపీట వేయాలని, అర్హత గల ప్రతి విలేకరికి కార్డు అందేలా చూడాల్సిన బాధ్యత జిల్లా పౌర సంబంధాల అధికారి, కమిటీ సభ్యులపై ఉందన్నారు. అక్రిడిటేషన్ కార్డుల మంజూరుకు సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన జీవోలోని మార్గదర్శకాలను కలెక్టర్ ఈ సందర్భంగా వివరించారు. అక్రిడిటేష కార్డు కొరకు నమోదు చేసుకున్న ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని, త్వరలోనే జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీ పూర్తిస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. కల్వకుర్తి నియోజకవర్గానికి సంబంధించిన ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు సంబంధించిన అక్రిడేషన్ జారి ప్రక్రియను రంగారెడ్డి జిల్లా నుండి నాగర్ కర్నూల్ జిల్లా కు మార్చేందుకు కృషి చేసిన జిల్లా కలెక్టర్ కు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా గతంలో నాగర్ కర్నూలు జిల్లాకు గుర్తింపుగా ఉన్న నల్లమల్ల అటవీ ప్రాంతంలోని బ్రహ్మగిరి, మున్నూరు లను ప్రత్యేకంగా గుర్తించి, మీడియా అక్రిడేషన్ కార్డులపై ప్రత్యేక అక్రిడేషన్ కార్డుల మంజూరు చేసేలా, కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈనెల 25వ తేదీన జిల్లాలోని జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డుల మంజూరుకై మొదటి కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. జిల్లాలోని జర్నలిస్టులంతా ఈ నెల 23వ తేదీలోగా మీడియా అక్రిడేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకోవాలని, ఈనెల 23వ తేదీ లోగా దరఖాస్తు చేసుకున్న జర్నలిస్టులకు మొదటి విడతలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ధారించిన విధంగా ఈనెల 30వ లోగా మీడియా అక్రిడేషన్ కార్డులను మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో ఈ సమావేశంలో జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి జె కిరణ్ కుమార్, నూతనంగా ఎంపికైన జిల్లాస్థాయి అక్రిడేషన్ కమిటీ సభ్యులు పి విజయ్ కుమార్, యం చంద్రశేఖర్ రావు, సాయిలు సాగర్, కే ప్రదీప్ కుమార్, దస్తగిరి, ముబీన్ అహ్మద్, సురేష్ కుమార్, పి వెంకటస్వామి, ఎం శ్రీనివాసులు, నేతాజీ గౌడ్ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలి .. ఐటిడిఎ. పిఓ. బి.రాహుల్,

ఎండవేడిమినిసైతంలెక్కచేయకుండా వివిధఆదివాసిగిరిజనగ్రామాలనుండి గిరిజన దర్బార్ లో అర్జీలు పెట్టుకునే ప్రతి గిరిజన కుటుంబాలకుప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించే విధంగా ఐటీడీఏ యూనిట్అధికారులుకృషిచేయాలని ఐటీడీఏ ప్రాజెక్టుఅధికారిబి.రాహుల్, అన్నారు. సోమవారం నాడు ఐటిడిఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో యూనిట్ అధికారుల సమక్షంలో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలుస్వీకరించి,సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేయాలని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలు పోడు భూములసమస్యలు,వ్యక్తిగత సమస్యలు,భూసమస్యలు,స్వయం ఉపాధి పథకాల రుణాల కొరకు, పట్టా భూములకు రైతుబంధు రుణాలకొరకు,జీవనోపాధిపెంపొందించుకోవడానికి ఆర్థిక సహాయంకొరకు, దీర్ఘకాలికరోగాలకువైద్యంచేయించుకోవడానికి ఆర్థిక వేసులుబాటు కల్పించుట కొరకు,ట్రైకార్ రుణాలు, గిరి వికాసము ద్వారా సోలార్ సౌర విద్యుత్ కనెక్షన్లు ఇప్పించుటకు, పై చదువులుచదవడానికిఆర్థికసహాయం కొరకు,వ్యవసాయభూములకు కరెంటు బోరు మోటార్ ఇప్పించుట కొరకు, మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు దరఖాస్తులు చేసుకున్నారని ఆయన అన్నారు.


Edited, Printed, Published & Owned by NATAVA KRISHNA RAO, Published from: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255, Telangana, Printed at: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255,Telangana, Editor:NATAVA KRISHNA RAO, Cell: 9440991979,